కథ

# వేడివెన్నెల

డా॥ కె. మీరాబాయి

హేవర్డ్ కైసర్ పర్మనెంటీ హాస్పిటల్ లేబరు రూము ఎదురుగా కుర్చీలో కూర్చున్న నాకు గుండె దడదడ లాడుతోంది.

లోపల కౌముదికి ఎపిడ్యూరల్ టెస్ట్ డోసు ఇస్తున్నారు. వాళ్లిచ్చిన డేట్ ప్రకారం డెలివరీకి ఇంకా ఇరవై అయిదురోజుల టైముంది.

నిన్న కాళ్లవాపు, బి.పి. ఎక్కువగా వుంటే ఫ్రీ మాంట్‌లో హాస్పిటల్‌కు వెళ్లింది. డైరక్ట్‌గా డాక్టరుతో మాట్లాడే విధానం లేదిక్కడ. నర్సు రక్తం తీసుకుని, బి.పి. చెక్ చేసి బెడ్ రెస్ట్ తీసుకోమని పంపించేసింది.

ఇవాళ పొద్దున్నే డాక్టర్ ఎలిజబెతట ఫోను చేసి 'ఎక్లాంసియా' డెవలప్ అయ్యింది. అర్జంట్‌గా హాస్పిటల్‌లో చేరమంది. నొప్పులు రప్పించయినా డెలివరీ చేసెయ్యాలి. కడుపులో బిడ్డకి, తల్లికి కూడా అదే క్షేమం' అని చెప్పింది.

కౌముదికి నెల తప్పినప్పటినుండీ రెగ్యులర్‌గా చూసే డాక్టర్ వేరు. ఆవిడ పేరు సూసన్. ఆవిడ 'ఫ్రీమాంట్ కైసర్'లో వుంటుంది. మధ్యాహ్నం ఆవిడా ఫోనుచేసి 'ది బేబీ విల్ బి బెటర్ అవుట్ సైడ్ దెన్ ఇన్ సైడ్' అని చెప్పి హేవర్డ్ కైసర్‌లో వెంటనే చేరిపొమ్మంది. ఫ్రీమాంట్ సిటీ కైసర్ హాస్పిటల్‌లో లేబర్, కాన్పు కేసులు తీసుకోరు.

అయిదున్నరకల్లా హాస్పిటల్‌కి వచ్చేశాము... వెంటనే ఫిట్స్ లాగా రాకుండా మెగ్నీషియమ్ సల్ఫేట్, సెలైన్, యాంఫిసిలిన్ అన్నీ మొదలు పెట్టేసారు నర్సులే.


ఎనిమిదిన్నరకు టాన్యా అనే జపనీస్ డాక్టర్ వచ్చింది. వెంటనే సి. సెక్షన్ చేసి బేబీని డెలివర్ చేయాలి అని చెప్పి సి.సెక్షన్ (సిజేరియన్) చేయడం వలన ఒక్కొక్కసారి ఎటువంటి సైడ్ కాంప్లికేషన్సు రావచ్చో టకటక లిస్ట్ చెప్పేసింది.

అసలే సడెన్‌గా మొదలయిన ఈ సమస్యతోనే గుండెలు దడదడలాడుతుంటే ఆవిడ అవన్నీ చెప్తుంటే నాకే ఒళ్లు చల్లబడింది.

కౌముది ముఖంలోకి ఆదుర్దాగా చూశాను. అది పైకి మాత్రం ప్రశాంతంగా కనబడింది. పైగా నాకు ధైర్యం చెప్పింది. ఇక్కడ ఏ చిన్న పొరబాటయినా కోర్టుకి లాగి లక్షల డాలర్లు డ్యామేజి క్రింద లాగుతారని ముందే ఇవన్నీ చెప్పి బోలెడు పేపర్లలో సంతకాలు చేయించుకుంటారు.

తొమ్మిది గంటలకు డాక్టర్ టాన్యా వచ్చి తన డ్యూటీ అవర్స్ అయిపోవడం వలన వెళ్లిపోతున్నాననీ తరువాతి డ్యూటీ డాక్టరు ఫ్రాన్సిస్ సి.సెక్షన్ చేస్తుందనీ చెప్పి వెళ్లిపోయింది.

కౌముది తలవైపు ఏవేవో మెషిన్స్. ఒకటి బి.పి. మానిటర్ చేస్తోంది. ఇంకోటి బేబి



హార్ట్ బీట్ చూపిస్తోంది. ఇంకోటి రక్తంలో ఆక్సిజన్ లెవెల్ చూపుతోంది.

గదిలో ఒక్క నర్సు లేదు. అందరు నర్సులూ కూర్చున్న సెంట్రల్ హాలులో ప్రతిరూములో ప్రతి పేషంట్ పరిస్థితి వాళ్లకు మెషిన్స్ ద్వారా తెలుస్తుంటాయి.

మామూలు డెలివరీ అయితే తల్లి, భర్త అందరూ వుండొచ్చునట గానీ సిజేరియన్ గనుక "మీ ఇద్దరిలో ఎవరో ఒక్కరే ఆపరేషన్ గదిలోకి రావొచ్చు. ఎవరు వస్తారో మీరే నిర్ణయించుకోండి" అని చెప్పింది నర్సు. నేను శీను వైపు చూశాను. నా కన్న టెన్షన్‌లో వున్నాడు కౌముది భర్త. అమెరికాలో తండ్రితో బిడ్డ బొడ్డు కోయిస్తారని విని వున్నానేమో నేనే ముందు చెప్పేసాను. "నువ్వు లోపలికి వెళ్లు శీను..." అని.

"మీ ఇద్దరిలో ఎవరొచ్చినా సరే" అని మాకే ఛాయిస్ ఇచ్చింది కౌముది. పిచ్చితల్లి అమ్మను నొప్పించలేదు. మొగుడు దగ్గరుండాలనీ వుంది దానికి.

పది నిముషాలలో సర్జికల్ డ్రెస్ వేసుకుని శీనూ లోపలికి వెళ్లాడు.

ఆ అరగంట ఎలా గడిచిందో దేవుడికే తెలుసు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశంలో. బెస్ట్ డాక్టర్లు చేతిలో వుంది. నా బిడ్డ అనుకుని మనసుకు ఎంత ధైర్యం చెప్పుకున్నా ఏదో భయం... లలితా సహస్రనామం పారాయణం చేద్దామని మొదలు పెడితే దానిమీద మనసు నిలవదే...

అరగంట తరువాత కౌముదికి బయటకు తీసుకువచ్చారు గానీ కూడా బిడ్డను తేలేదు. శీనూ రాలేదు. ఏమయిందో అని ఒకటే దడ.

నర్సు నా ముఖం చూసి జాలిపడిందో ఏమో "పాపను నర్సరీకి పంపించారు" అంది.

హమ్మయ్య... ఆ రాజరాజేశ్వరి కరుణించింది.. అనుకుంటూ కౌముది పక్కనే కుర్చీలో కూర్చున్నా.

కాసేపట్లో పాపను తీసుకువచ్చారు.. బంగారు బొమ్మలా వుంది. "కూతుర్ని కన్నావు... ఇంకో ఇరవై ఏళ్లలో పెళ్లిచేసి పంపించేయడానికి సిద్ధంగా వుండు" అన్నాను నా కూతురితో... దానికింకా పూర్తిగా మైకం వదలలేదు. అయినా నవ్వింది. "పాప ముద్దుగా వుంది కదూ" అని. రాత్రి తెల్లవార్లూ ఒక ఆఫ్రో అమెరికన్ నర్సు అక్కడే వుండి, గంట గంటకీ బి.పి. పల్స్ చెక్ చేస్తూ ఖాళీ అయిన సెలైన్, మెడిసన్ బాటిల్స్ తీసేసి వేరే మారుస్తూ, కంప్యూటర్ చూసి పేషెంటు పరిస్థితిని నోట్ చేసుకుంటూ వుంది.

దాహమయితే మంచు ముక్కలు నోటిలో వేయమన్నారు. తప్ప మంచినీళ్లు ఇవ్వలేదు.

మర్నాడు సాయంత్రం 'జెల్లీ, ఫ్రూట్ జ్యూస్' ఇచ్చారు. బాలింతరాలికి చల్లటి వస్తువులు ఇస్తుంటే నాకు ఒకటే కంగారు.

"డోన్ట్ వర్రీ గ్రానీ... దీసీజ్ గుడ్ ఫర్ హర్" అంది నూరీ అన్న ముస్లిం నర్సు.

కౌముది వున్న గదిలో రెండు పడకలు వున్నాయి. రెండిటికీ మధ్యన తెర వుంది. మంచం పక్కనే వున్న చోట్లో రాత్రి కంఫర్టర్ పరుచుకుని శాలువా కప్పుకుని పడుకుంటే ఈ నూరీయే వచ్చి నాకు బ్లాంకెంట్ కప్పి వెళ్లింది. పొద్దున్న పాపకు డయాఫర్ మార్చడం ఎలాగో నేర్పింది. పాపాయిని వెచ్చగా చుట్టి పడుకోబెట్టడం చూపించింది. నేను పాపకు పక్కన పొత్తిళ్లలా బట్ట చుట్టి పెడితే తీసేసింది. పాప పక్కకు తిరిగితే ముక్కుకు ఒత్తుకుని ఊపిరి ఆడదు. పొత్తిళ్లు పెట్టవద్దు అంది.


ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా

**ఇమేజ్ హాస్పటల్స్** అమీర్‌పేట్, హైదరాబాదు

(Recognised by CGHS & ESI)

అందిస్తోంది

**గుండె పరీక్ష (Heart Check-Up)** Rs.~~2395~~/- 999/-

**మాస్టర్ హెల్త్ చెకప్** Rs.~~2140~~/- 999/-

Note: Patient should come fasting along with old medical reports (if any)

**M R I Scan**
Rs. ~~6,000~~/-
2,950/-
• Open type
• No Claustrophobia

**C T Scan**
(Brain)
Rs. ~~2,000/-~~
1,100/-

**Nuclear Scan**
20% Discount
(Gamma Camera)
• All Studies with Isotopes
• Radio Iodine Therapy for Thyrotoxicosis

**Mammography**
(Breast Cancer detection)
Rs. ~~1,200/-~~
600/-

ఈ పథకం 31.05.2003 తో ముగుస్తుంది. వివరాలకు సంప్రదించండి: 98481 71794





IMAGE HOSPITALS
SUPER-SPECIALITY CENTRE
Ameerpet, Hyderabad-500073, A.P., India.
Ph: 23750000/55519999 Fax: 040-23746616.

IMAGE HOSPITALS


ISO 9001-2000 Certified Hospital

www.imagehospitals.com e-mail: imagehospitals@rediffmail.com

Image Communications

## అబ్బో, నేర్చాడే!?

నిన్న క్రికెట్ రంగంలో వెలిగి, ఇవాళ బాలీవుడ్ గ్లామర్ ప్రపంచంలో మెరుస్తున్న వాడు అజయ్ జడేజా. తనను గురించిన గాసిప్ చదువుకోవాలని తొందర పడుతున్నాట్ట. అతను చేస్తున్న చిత్రాలు 'ఖేల్, పల్ పల్ దిల్ కే పాస్.' "మునుపు కూడా నాతో వేర్వేరు నటీమణుల పేర్లు జోడించి రకరకాలుగా రాశారు. ఇప్పుడైతేనా, నా హీరోయిన్లతో పనిని గురించి చర్చిస్తున్నాను అని చెప్పొచ్చుగా? ఏమంటారు?" అనేసి నవ్వుతున్నాడు అజ్జూ భాయి. గాసిప్ అగ్ని పుట్టడం ఎంతో సులువు కానీ, పొగ రాజుకున్నాక ఆర్పడం అంత సులువు కాదని తెలీదేమో!



పొద్దున్న ఒక చైనీస్ డాక్టర్ వచ్చి అన్ని గదుల్లోని బాలింతరాళ్లను, బిడ్డలను చూపి వెళ్లాడు. నేను ఆయన దగ్గరకు వెళ్లి 'అన్నం పెట్టొచ్చా' అనడిగితే నవ్వి రాత్రికి పెట్టమన్నాడు.

మూడోరోజు ప్రొద్దునే, అంటే సిజేరియన్ అయిన ముప్పై ఆరుగంటలకు నర్సు నూరీ వచ్చి కౌముదిని లేపి కూర్చోబెట్టింది. నెమ్మదిగా మంచం మీదనుండి దింపి 'యు మస్ట్ వాక్' అంటూ సెలైన్ స్టాండుతో సహా కౌముదిని బయట కారిడార్లోకి తీసుకెళ్లి నడిపించింది. అంత నీరసంగా వున్న పిల్ల కళ్లు తిరిగి పడిపోతుందేమోనన్న కంగారుతో నేనూ కౌముది వెంట వెళ్లాను.

"ఏం ఫరవాలేదు. మీరు పాప దగ్గర వుండండి. ఒక్క క్షణం కూడా పాపను ఒంటరిగా వదలకూడదు" అని నన్ను రానివ్వకుండా ఆపేసింది.

నేను ఇంటికి వెళ్లి పథ్యం వండి తెచ్చేంతలో వాళ్లే మళ్లీ గార్డెన్ బర్గరు, పేస్ట్రీ పెట్టేసారు.

మూడోరోజు సాయంత్రం ఇంటికి వెళ్లిపోవచ్చునన్నారు. కారు సీట్ తేవడానికి శీను వెళ్లాడు. పాపను ఒళ్లో పెట్టుకోకూడదట... హాస్పిటల్ నుండి పాపాయిని తీసికెళ్లే సరికే దానికి కార్ సీట్ సిద్ధంగా వుండాలిట.

వచ్చేటప్పుడు శీనూ పెద్ద పెట్టెనిండా డోనట్స్ తెచ్చాడు అక్కడున్న నర్సులకోసం. రాత్రంతా యంత్రంలా తిరుగుతూ పనిచేస్తారు... కళ్లలో వత్తులు వేసుకుని రోగుల్ని చూసుకుంటారు. కానీ ఒక టైమ్ తీసుకునే పద్ధతి లేదు.

ఇంటికి తీసుకువచ్చాక కరివేపాకుపొడి (అయిదారు డాలర్లకు పది రెమ్మలు వచ్చాయి) బీరకాయకూర చేసి పెట్టాను కౌముదికి.

కౌముది డిసెబిలిటీ గ్రాంటుకు అప్లైచేయడానికి ఫామ్స్‌లో డాక్టర్ సంతకం కోసం ఫ్రీమాంట్ సిటీ కైసర్ హాస్పిటల్‌కి వెళ్లాం. మహితను (పాపకు హాస్పిటల్‌లోనే పేరు పెట్టేసారు). వెనక కారుసీటులో పడుకోబెట్టి బెల్ట్ వేసేసి, నేను పక్కనే కూర్చుంటే, కౌముది డ్రైవ్ చేసింది. అప్పటికి కాన్పయి ఎనిమిదో రోజు. బాలింత కారు నడపడమా అని నా ప్రాణం కొట్టుకుంటోంది శీను ఆఫీసుకు వెళ్లడం వలన తప్పలేదు.

పాపాయిని నా దగ్గర వదిలి, కౌముది వెళ్లి కౌంటర్లో నర్సుతో మాట్లాడి, సంతకం కావల్సిన పేపర్లు ఇచ్చి వచ్చి నా పక్కన కూర్చుంది.

పది నిముషాల్లో డాక్టర్ సూసన్ మా ముందు నుండే తన గదిలోకి వెళ్లింది.

ఆవిడను నేను ఇదివరకు కౌముదికి చెకప్ కోసం వచ్చినప్పుడు మూడుసార్లు చూసి వుండటం వలన ఆవిడను చూడగానే మన అలవాటు ప్రకారం లేచి నిలబడి నవ్వుతూ విష్ చేసాను.

ఆవిడా చెయ్యి ఊపి వెళ్లింది.

తొమ్మిది నెలలుగా కౌముదిని చూస్తోంది. పైగా సడెన్ కాంప్లికేషన్లు వచ్చి సి.సెక్షను చేసి డెలివరీ చేసారు... పాపని చూడాలని తప్పకి పిలుస్తుందని నేను పాపాయికి తలమీది టోపీ, కాళ్లకు సాక్సులు సరిచేస్తున్నాను.

అంతలో నర్సు వచ్చి కౌముది ఇచ్చిన పేపర్లు తిరిగి ఇచ్చింది. డాక్టరు సంతకం చేసిందట.

అవి పంపిస్తే స్టేట్ గవర్నమెంటు రెండు నెలలు డిసెబిలిటీ గ్రాంటు ఇస్తుందన్న మాట కౌముదికి.

కౌముది పనిచేసే కంపెనీలో డెలివరీకి పెయిడ్ లీవ్ ఇచ్చే సౌలభ్యం లేదు.

"పద అమ్మా పోదాం" అంటూ లేచింది కౌముది.

"అదేంటి డాక్టర్‌కి పాపను చూపించవూ? ఆవిడ ఏమనుకుంటారు? ఒక్క నిమిషం వెళ్లి చూపించి వద్దాం!" అన్నాను లేస్తూ.

"అమ్మా!... ఆవిడ మనల్ని లోపలికి పిలవకుండా ఎలా వెళ్తాం? ఇక్కడ అలాటివన్నీ వుండవు... ఎంతవరకూ వాళ్ల డ్యూటీయే అంతే... పద" అంటూ బయటకు దారితీసింది కౌముది. ఏవో మందులు కొనవలసి వుందని అక్కడే ఫార్మసీకి వెళ్లాం. కౌంటర్‌లో ప్రిస్క్రిప్షను ఇచ్చి వచ్చి కూర్చుంది కౌముది. నాలుగు కౌంటర్ల ముందూ క్యూలు వున్నాయి. అయితే న్యూ మదర్‌కి సెపరేట్ 'క్యూ'ట. కౌంటర్ ముందు గజం దూరంలో నిలబడతారు వచ్చినవాళ్లు. నేలమీద తెల్లటి గీత వుంది... అది దాటి ముందుకు పోకూడదట. ఎందుకంటే కౌంటర్ దగ్గర మందులు కొనుక్కుంటున్న పేషెంట్ ప్రైవసీని రక్షించడం కోసంట!

కౌముది నంబరు డిస్‌ప్లే బోర్డుమీద కనబడగానే అది వెళ్లి మందులు తెచ్చుకుంది. ఇద్దరం ఇంటికొచ్చాక శీనుకు ఫోనుచేసి పేపర్లు సంతకమయినట్టు చెప్పింది.

రెండునెలలు కాగానే డ్యూటీలో చేరిపోయింది కౌముది.

పాపాయికి అయిదో నెల పడగానే కౌముదిని, పాపను తీసుకుని ఇండియా బయర్దేరాను. పదిహేనురోజులు సెలవు పెట్టింది కౌముది. బెంగుళూరు చేరగానే ఎంతో 'హాయిగా' అనిపించింది.

ఇంకా మా కారు బసవన్న గుడిలో మా ఇంటి దగ్గరకు వస్తుండగానే ఎదురింటి వాళ్లు పక్కింటివాళ్లు వచ్చేసారు మమ్మల్ని చూడటానికి.

ఇదే పాపపుట్టేక హాస్పిటల్ నుండి ఇంటికివస్తే ముందుగా వచ్చిన మావారు మాత్రమే ఎదురొచ్చి మమ్మల్ని లోపలికి తీసుకెళ్లారు.

ఇలా ఇరుగుపొరుగులు వస్తారని ఇంట్లో తీపి చేసి రెడీగా పెట్టింది నా కోడలు.

అమెరికాలో లివర్ మూరు గుళ్లో పాపకు పదకొండోరోజున పేరు చెప్పి అర్చన చేయించాము. అయినా ఇక్కడ అయిదో నెలలో అందర్నీ పిలిచి నామకరణ చేసాము.

వచ్చిన నాలుగు రోజుల్లోనే పాపకు జలుబు చేసింది. పోతుందిలే అని విక్స్‌రాసి కాపడం పెట్టాము. ఒకరోజు రాత్రి ఊపిరాడక అవస్థపడసాగింది. రాత్రి తొమ్మిది గంటల సమయం.

దగ్గరలో మాకు తెలిసిన డాక్టర్ జయశ్రీ అని వుంది. అయితే ఆవిడ గైనకాలజిస్ట్. అయినా ఫరవాలేదని వెళ్లాము.

వెళ్లిన పావుగంటలో లోపలికి పిలిచిందావిడ. నన్ను చూడగానే కాసేపు పరీక్షగా చూసింది గుర్తుకు తెచ్చుకుంటూ. నిముషం తరువాత "చెప్పండి. రెండేళ్లయింది మిమ్మల్ని చూసి అంది. నేను నవ్వాను. "ఇదిగో నా కూతురు కౌముది.. నాకు మీరే డెలివరీ చేశారు" అన్నాను. "దాని పెళ్లికి కూడా మిమ్మల్ని పిలిచాను..." అని కూడా అన్నాను.

"అవునవును... గుర్తుంది... అమెరికా వెళ్లిందని అన్నారు.. ఎప్పుడొచ్చింది?" కుశల ప్రశ్నలు అడిగి పాపను పరీక్షచేసి మందులు రాసిచ్చింది. రేపొకసారి డాక్టర్ జానకి (పీడియాట్రీషియన్)కి చూపించండి. రేపటికి చాలా మట్టుకు తగ్గిపోతుంది..." అని ధైర్యం చెప్పింది. కౌముదిని వివరాలు అడిగింది. ఆఖర్న ఫీజు ఇవ్వబోతే తీసుకోలేదు.

"మీరు తెలిసిన వారని పాపని చూశాను. రేపు ఫోను చేసి పాప ఎలా వుందీ చెప్పండి చాలు" అంది చిరునవ్వుతో.

వచ్చేస్తుండగా కౌముది అడిగింది "ఆవిడ నీ స్నేహితురాలా?" అని.

"కాదు... నీకు మీ సూసన్ చూసినట్టే నువ్వు నా కడుపులో వుండగా నెల నెలా పరీక్ష చేసింది. డెలివరీ టైములో కాస్త ఆలస్యం కావడంతో "సారీ అమ్మా ఫోర్‌సెప్స్ వాడుతున్నా, అని చెప్పి డెలివరీ చేసింది. మళ్లీ నీ పెళ్లికి వెళ్లి ఇన్విటేషన్ కార్డు ఇచ్చాను. అంతే..." అన్నాను సింపుల్‌గా.

రెండు వారాలు రెండు క్షణాల్లా గడిచిపోయాయి. కౌముది పాపతో తిరుగు ప్రయాణమయ్యింది.

**బోల్డుమంది పిల్లలు కావాలి!**

* **ప్రేమంటే ఏమిటి?**
"జీవితంలోనే చాలా ప్రాధాన్యం గలది ప్రేమే!"
* **జీవితమంటే?**
"భగవంతుడు మనిషి కిచ్చిన అందమైన కానుక. పూర్తి ఆనందంతో జీవించటమే జీవితానికి లక్ష్యం."
* **నీ ప్లస్ పాయింట్?**
"నేనెప్పుడూ సంతృప్తితో వుంటాను."
* **బలహీనత?**
"భూతాలంటే చచ్చే భయం!"
* **తొలి ప్రేమ ఎప్పుడు కలిగింది?**
"అప్పుడు నాకు పదిహేనేళ్లు."
* **పురుషుల్లో ఏదిష్టం?**
"హాండ్ సమ్‌గా వుంటే చాలు. కానీ తెలివితేటలు కూడా అవసరం!"
* **అందమంటే?**
"మనస్సులో వుంటుంది."
* **పెళ్లి గురించి?**
"అందరికీ పెళ్లి అవసరమే. పెళ్లి కాకపోతే జీవితం అసంపూర్ణం."
* **కలలు కనేది దేన్ని గురించి?**
"వైవాహికజీవితం సుఖంగా గడపాలి. బోలెడంత మంది పిల్లలు వుండాలి. రెస్టారెంట్లు కూడా చాలా వుండాలి. ప్రపంచమంతా తిరిగి రావాలి."



సామాను చెకప్ చేసాక లోపలికి వెడుతూ అంది. "మళ్లీ ఆ యాంత్రిక జీవితంలోకి వెళ్లిపోతున్నానమ్మా" అని. దాని గొంతులో దిగులు.

పాపాయి వెళ్లిపోతుంటే నాకు పట్టలేని దుఃఖం వచ్చింది.

ఇంటికి వెళ్లగానే పక్కింటి పిన్నిగారు వచ్చారు. "ధైర్యంగా వుండు... మళ్లీ ఏడాదికల్లా వస్తుందిలే... లేకపోతే నువ్వే వెళ్లొచ్చు" అని ఓదార్చారు.

శీను తప్ప నా కౌముదిని ఎవరు ఓదారుస్తారు.

రేపటినుండి పాపను 'డే కేర్ సెంటర్'లో పెట్టి ఆఫీసుకి వెళ్లిపోతుంది కౌముది. నెలకు అయిదువేల డాలర్ల జీతం మరి. అంటే రెండు లక్షలు. ఎలా వదులుకుంటుంది? వదులుకుంటే రెండు లగ్జరీ కార్లు, పెద్ద ఇల్లు, హోం థియేటర్ వంటివి ఎలా వస్తాయి?

డే కేర్ సెంటర్‌కు నెలకు ఆరువందల డాలర్లు కట్టాలిట. గ్రీన్ కార్డు వుండి, స్పెషల్‌గా ట్రెయినింగ్ అయి సర్టిఫికేట్ వున్న వాళ్లే బేబీ కేర్ సెంటర్లు నడపాలి. వారంలో అయిదురోజులు మాత్రమే బిడ్డను చూస్తారు. అదీ ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఆరుగంటల వరకు మాత్రమే. సాయంత్రం ఆలస్యం చేయకుండా పాపను తీసుకువెళ్లాలి. మధ్యలో పాపకు ఒళ్లు వెచ్చబడినా, మోషన్స్ అయినా ఆఫీసుకు ఫోనుచేసి బిడ్డను డాక్టరు దగ్గరకు తీసుకువెళ్లమని చెప్తార్ట.

మహిత పుట్టకముందే దానికని ఒకగది సిద్ధం చేసారు. పుట్టబోయే బిడ్డకోసం ఎన్ని వస్తువులు కొన్నారని!' పాపను బయటకు తీసుకువెళ్లడానికి స్ట్రాలీ, వడుకోబెట్టడానికి క్రాడిల్, ఆటకోసం బౌన్సరు, బేబీ బ్లాంకెట్స్, బేబీ బాత్ టబ్... ఆట వస్తువులు... కదిపితే లైట్లు వెలిగి మాటలు వినబడేవి, పాపాయి కాలితో తన్నితే మ్యూజిక్ వచ్చేవి ఎన్నెన్నో... డబ్బు వెదజల్లి కొన్నారు.

ఇక్కడ అమ్మమ్మ, తాతయ్య, అత్తయ్య, మావయ్య ఇంతమంది మహిత పేరు కలవరిస్తూ వున్నాం.

అమెరికన్ సిటిజన్ షిప్పూ, అమెరికన్ డాలర్లు కొనగలిగే సౌకర్యాలూ అక్కడున్నాయి.

వెన్నెల వుంది. చల్లదనమే లేదు. ■